# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ ఆగస్టు 15:-** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల వేడుకల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో జెండా ఎగుర వేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్రంకై చేసిన పోరాటం ఉద్దేశాలను ఆశయాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉందన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్టుగా ఎప్పుడైతే మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా తిరుగుతారో అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్టన్నారు. స్వపరిపాలన కొనసాగించినప్పుడే నియోజకవర్గానికి సుపరిపాలన అందుతుందన్నారు. దేశ భక్తి అంటే సామాజిక బాధ్యత , ప్రతిఒక్కరిలో సామాజిక బాధ్యత ఉండాలని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ బాధ్యతగా భాగస్వామ్యులు కావాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు..



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**సిరిసిల్ల ఆగస్టు 15, నవభూమి బ్యూరో :**దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ:జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### దేశ సేవకు పునరంకితం కావాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్

**సిరిసిల్ల ఆగస్టు 15, నవభూమి బ్యూరో**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారుల కు,సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరం కితం కావాలన్నా రు.స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకో వడం,భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు,ఆర్.ఐలు ,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సిరిసిల్ల ఆగస్టు 15, నవభూమి బ్యూరో :** శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఆవరణలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## బైక్ మెకానిక్‌ల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కాటారం,/ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని టూ వీలర్ మెకానిక్ సంఘం ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జ్యోతి రాజు, అద్యక్షుడు మారిశెట్టి శ్రీనివాస్,ఉపా ధ్యక్షులు సిద్ధం గణేష్,కార్యదర్శి దికొండా నరేంద్ర,కోశాధికారీ కనుకుల పూర్ణచందర్,ప్రచార కార్యదర్శి కుసుమ శ్రీనివాస్,ఉచిత సలహాదారుడు తోట శంకర్, పర్శవేన రాజేందర్,కార్యవర్గ సభ్యులు తబురేష్, కంపె దేవేందర్,నేష గణేష్,ముక్కెర సందీప్,ఇరికి అరవింద్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**కాటారం,ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో కాటారం బిఆర్ఎస్ పార్టీ మండల ఇన్చార్జి జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమలో మండల బిఆర్ఎస్ కార్యకర్తలు,వివిధ గ్రామాల నుండి వచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు స్వతంత్ర సమర యోధులను,తెలంగాణ అమరులను,తెలంగాణ ఉద్యమకారులను,ఉద్యమ స్ఫూర్తిని,స్మరించు కొని నినాదాలు చేశారు.భారత స్వతంత్ర ఉద్యమం స్ఫూర్తిని మంథని నియోజకవర్గ ప్రజలందరూ ఆచరిస్తూ ఈ ప్రపంచంలో ఏదీ సాధించాలన్న ప్రజల హక్కులు పొందాలన్న ఉద్యమాల వల్లనే సాధ్యమని,ఈ సమాజంలోని ప్రతి ఒక్కరూ స్వాతంత్ర ఉద్యమంలో పోరాట పడాలని,తమలో ఇనువడింపజేసుకొని,ముందుకు సాగాలని,ప్రజల హక్కులను కాల రాస్తున్న,కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాల పై పోరాటం చేసి బీద బడుగు బలహీన వర్గాల హక్కులను సాధించి పెట్టే విధంగా నిత్య పోరాట యోదులుగా బిఆర్ఎస్ పార్టీ నిలబడుతుందనీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంథకాని సదువలి,కొండగొర్ల వెంకటస్వామి,తోట జనార్దన్,గాలి సదువలి,జక్కు మొగిలి, రామిల్ల మల్లయ్య,ఆత్మూరి బాలరాజు, జక్కు.శ్రావణ్, తైనేని సతీష్,ఉప్పు సంతోష్, వంగల రాజేంద్ర చారి,చిట్యాల సమ్మయ్య, లక్మయ్య,ఘంట శ్రావణ్,మానేమ్ రాజాబాపు, జాడి శ్రీశైలం,జాడిశంకర్,కాటారం రాజమౌళి,గంట సమ్మయ్య,దుర్గా రావు,కొడపర్తి రవి,చంద శ్రీనివాస్, రామిల్ల రాజు,పసుల శంకర్,పైడకుల మహేందర్, బొడ్డు సుధాకర్, చలినాల ప్రశాంత్,బోడరాజు, శ్రీరాముల రజనీకాంత్,తోట సతీష్,తోట వెంకటస్వామి,పొట్ట బానన్న,అజ్మీరా దేవా,మున్నా, బొడ్డు మధుకర్,తోట బాబు,పూన్నాం సతీష్,చల్ల శేఖర్,అరిగెల సంతు,పలిమెల రాజబాబు,అట్టెం రమేష్,తుకారం బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలం సర్వారం గ్రామం శుక్రవారం రోజున సర్వారం పాఠశాల నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా భీమపంగు సోమమ్మ కుమారుడు భీమపంగు శ్రీనివాస్ పాఠశాల అభివృద్ధి కోసం 50,000 రూపాయలు ఇచ్చినారు. మైలా. సీతయ్య 20,000 రూపాయల విలువ గల స్పోర్ట్స్ డ్రస్సులు పిల్లలకు బహుకరించడం జరిగింది. గొట్టం నరసింహారావు బ్యాంకు మేనేజరు ఆటల పోటీలకు బహుమతులు ఇవ్వనైనది. జవ్వాజి. నాగరాజు పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు బహుకరించ నైనది. మాజీ సర్పంచ్ గుమ్మడిల్లి అంజయ్య పాఠశాలకు మైక్ సెట్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇంకా భీమపంగు సోమమ్మ , మాజీ సర్పంచులు సాముల వెంకట రెడ్డి కర్నాటి.నాగిరెడ్డి , గుమ్మడెల్లి.అంజయ్య , బరిగల వీరయ్య , మాజీ ఎంపీటీసీ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి ,మైలా సీతయ్య , గ్రామ కార్యదర్శి నాగరాజు , సోమిరెడ్డి రాంరెడ్డి , నాగేశ్వరావు వసంత నర్సయ్య వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు , ఉపాధ్యాయులు .గోవిందు, .సైదులు, .వెంకటేశ్వర్లు, .మల్లారెడ్డి ౣ లి

పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది అందరూలి పాల్గొనడం జరిగింది.

## గరిడేపల్లి మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు











**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బండ కవిత, మండల పరిషత్ కార్యాలయంలో స్పెషలాఫీసర్ శ్యామ్ సుందర్ ప్రసాద్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చలికంటి నరేష్, సంఘమిత్ర భవన్ లో మండల అధ్యక్షురాలు వీరాకుమారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు నరేష్ మాధవరావు, పిఎసిఎస్ లో చైర్మన్లు జుట్టు కుండ సత్యనారాయణ, పెండెం ముత్యాలు విద్యుత్ కార్యాలయంలో ఏఈ సాయి కృష్ణ, వ్యవసాయ కార్యాలయంలో ఏవో ప్రీతం కుమార్ మండల వనరుల కార్యాలయంలో ఎంఈఓ చత్రు నాయక్, గ్రంధాలయంలో విజయభాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ సరోజ, త్రిపురం అంజన్ రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, రాంబాబు పీవో సురేష్, ఎపిఎం ధరావత్ అజయ్, జాన్ కాన్ పోలీస్ సిబ్బంది జడ్.పి.హెచ్.ఎస్ గడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు డి నాగమణి జాతీయ జెండాను ఆవిష్కరించారు గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రసన్నన కమారి జెండాని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ పాఠశాలలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మహాముత్తారం ఆగస్టు15 నవభూమి:** మహాముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాటోత్ రాంసింగ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను గూర్చి తెలియజేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి అయిందని మనమంతా ఈ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం వెనుక ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితం దాగి ఉందన్నారు. మీనాజీపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుమలత జెండా ఆవిష్కరణ చేసి ఉపాధ్యాయులకు విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిరు. మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం చేరి ప్రభాకర్ జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## పిఎసిఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన చైర్మన్ సోమ శాంతకుమార్



**మహాముత్తారం ఆగస్టు15 నవభూమి:** మహాముత్తారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చైర్మన్ సోమశాంతకుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. సహకార సంఘాల పాలక వర్గాల పదవి కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, డైరెక్టర్లు లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీర సుజాత, కంపె రాజయ్య, వేల్పుల సమ్మక్క, సోదరి మల్లమ్మ, సీఈవో మార్క శ్రీధర్, రైతులు, హమాలీలు సిబ్బంది పాల్గొన్నారు.

## సతీష్ మ్యూజిక్ అకాడమీ మహిళా డప్పు బృందం

### 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక గోల్కొండ కోటలో డప్పు దరువుల మోత మోగింది



**గరిడేపల్లి,నవ భూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో నిర్వహించిన జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్మ్యూజిక్ అకాడమీ డప్పు కళా బృందం మహిళా డప్పు కళాకారులూ పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చారు . తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,,హరికృష్ణ మామిడి సహకారంతో. అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ సౌజన్యంతో గోల్కొండ కోటలో డప్పులా దరువు ప్రదర్శన చేయటం సంతోషకారం అని అన్నారు.నారీశక్తిలో భాగంగా మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి రాష్ట్ర రాజధాని గోల్కొండ కోట హైదరాబాద్లో డప్పు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గోల్కొండ కోటలో పాల్గొన్నా సతీష్ మహిళా డప్పు కళాకారులు కల్పనా, స్వరూప, భువన, అపర్ణ, నాగమణి, వీరబాబు, శోభన్, గంగ, వెంకటమ్మ, కుమారి, సంజయ్, నిర్మల తదితర హుజుర్నగర్ నియోజకవర్గం చెందిన కళాకారులూ పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ధనియాకుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవ ఎన్నిక



**పెన్‌పహాడ్ ప్రతినిధి ఆగస్టు 15 ( నవ భూమి )**పెన్ పహాడ్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ధనియాకుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మండల విలేకరులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ... అధ్యక్షుడిగా ధనియాకుల వెంకటేశ్వర్లు. గౌరవ అధ్యక్షుడిగా వగ్గు సోమయ్య. ప్రధాన కార్యదర్శిగా చెరువుపల్లి నాగేశ్వరావు. ఉపాధ్యక్షుడిగా బొల్లికొండ వీరస్వామి.కోశాధికారిగా నీలకంఠం జయరాం.సహాయ కార్యదర్శిగా మీసాల నాగయ్య. సంయుక్త కార్యదర్శిగా షేక్ సయ్యద్.గౌరవ సలహాదారులుగా చలిగంటి పుల్లయ్య. చట్టు వెంకటేశ్వర్లు. కోడిదల రాజబాబు.నల్లగంతుల సైదులు.ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా.. పాలకూరి రవి. చవగాని నాగరాజు తుమ్మ కొమ్మ సంజయ్. కీర్తి ఎలమంచయ్య. గంగారపు హరికృష్ణ. నన్నే పంగు నవీన్.కట్టెల విజయ్ కుమార్. కత్తి ఉపేందర్.మామిడి సైదులు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**పెన్‌పహాడ్, ప్రతినిధి ఆగస్టు 15( నవభూమి ):**మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పోలీస్ స్టేషన్లో ఎస్సై కస్తాల గోపికృష్ణ తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ధరావతు లాలు నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఏ జానయ్య, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో అనిల్ కుమార్, పిఎసిఎస్ చీదేళ్ల కార్యాలయంలో చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపిఎం అంజయ్య, ఏపీఓ రవి, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, పశు వైద్యశాల కార్యాలయంలో పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న, ఆయుర్వేద వైద్యాధికారి తన్నీరు రాంప్రసాద్, బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో హాస్టల్ వార్డెన్ మాలిక జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది,రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ శనివారం 16 । ఆగస్టు,2025

## ఎమ్మార్వో కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 15:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు, మున్సిపల్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ జెండాను ఆవిష్కరించగా పోలీస్ స్టేషన్లో జెండాని ఎస్సై భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు, కాగా టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి జెండాను ఆవిష్కరించగా పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జెండాను పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ జెండాను ఆవిష్కరించారు. నేతాజీ యువజన సంఘం జెండాని అధ్యక్షుడు గునిగంటి రమేష్ ఆవిష్కరించగా బోధిధర్మ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర ఉత్సవాలలో అధ్యక్షుడు సీత భాస్కర్ జెండాను ఆవిష్కరించారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాబు యువజన సమైక్య ఆధ్వర్యంలో అధ్యక్షుడు కోడి బాలరాజ్ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా పలు పాఠశాలల ర్యాలీలో నిర్వహించగా. దోతిగూడెం గ్రామం లోని ప్రాథమిక పాఠశాల చిన్నారులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలు లతో ర్యాలీలో పాల్గొనడంతో చూపర్లను ఆకట్టుకున్నాయి.



## ఉత్తమఅధికారులకు అవార్డులు



**మోమిన్ పేట్ (నవ భూమి ప్రతినిధి) ఆగస్ట్ (15)** భారత స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీవో విజయలక్ష్మి తో పాటు ఎంపీడీవో కార్యాలయం సూపరింటెంట్ రాజ మల్లయ్య ఏపీవో శంకర్ పంచాయతీ కార్యదర్శి మాధవి నలుగురు అధికారులకు ఉత్తమ అవార్డు లభించింది వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రశాంశ పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఎంపిడిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల కు వివరిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను పొందెందుకు కృషి చేసినందుకు ఉత్తమ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసినందుకే ప్రభుత్వ కార్యాలయాల పర్యవేక్షణ పట్లఅవార్డు రావడం జరిగింది అన్నారు ప్రభుత్వ ఉద్యోగతను ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో పనిచేసి ప్రజల మెప్పు పొందడమే తన ముఖ్య ఉద్దేశ్యం అన్నారు

## ఘనంగా రాపాక జన్మదిన వేడుకలు



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 15** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ జన్మదిన వేడుకలు ,నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశశ్వనిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డిల ఆధ్వర్యంలో రాపాక సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్, దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్లా శ్రీరామ్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయంలో నేడు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నేరేడుచర్ల ఆగస్టు14 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నేడు 79 వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, మండల అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్దనబోయిన విజయ్ కుమార్, సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్ , ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, బైరెడ్డి బక్కిరెడ్డి, జిల్లా నాయకులు తాళ్ల.నరేందర్ రెడ్డి, ఆకుల జగతయ్య, పార్టీ నాయకులు చిలకరాజు కర్ణాకర్, పుల్లెంల సతీష్, చేపూరి కృష్ణవేణి, కార్యదర్శి. బుస్సా విమల, బూత్ ఇంచార్జి సమ్మెట నాగరాజు, నెమ్మోదు శ్రీరాములు, బాలేన వెంకట కృష్ణ, ఉరిమల్ల రామూర్తి, గుర్రం కార్తిక్ రెడ్డి, దొంతిరెడ్డి శ్యామ్, కటికోల వినయ్, ఆఫీస్ ఇంచార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి పాల్గొనడం జరిగింది.

## బీజేపీ కార్యాలయంలో నేడు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నేరేడుచర్ల ఆగస్టు14 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నేడు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, మండల అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్దనబోయిన విజయ్ కుమార్, సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్ , ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, బైరెడ్డి బక్కిరెడ్డి, జిల్లా నాయకులు తాళ్ల.నరేందర్ రెడ్డి, ఆకుల జగతయ్య, పార్టీ నాయకులు చిలకరాజు కర్ణాకర్, పుల్లెంల సతీష్, చేపూరి కృష్ణవేణి, కార్యదర్శి. బుస్సా విమల, బూత్ ఇంచార్జి సమ్మెట నాగరాజు, నెమ్మోదు శ్రీరాములు, బాలేన వెంకట కృష్ణ, ఉరిమల్ల రామూర్తి, గుర్రం కార్తిక్ రెడ్డి, దొంతిరెడ్డి శ్యామ్, కటికోల వినయ్, ఆఫీస్ ఇంచార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి పాల్గొనడం జరిగింది.



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నేరేడుచర్ల ఆగస్టు15 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్లప్రభుత్వ జూనియర్ కళాశాల లో 79వ స్వాతంత్ర దినోత్సవ పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తదనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు కొనతం వెంకటరెడ్డి పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఆటలపోటీల బహుమతులను మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణరెడ్డి రూ 7000 లను వెచ్చించి అందించారు.

గత 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాక నగదు బహుమతులు మోమెంటో లను పాఠశాల హిందీ సహోపాధ్యాయనీ ఎం నాగమణి రూ 25000 లను వెచ్చించి అందించారు మాజీ ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి పాఠశాల 6 నుండి 10 తరగతులలో ప్రధమ,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ 10,000 లను నగదు బహుమతిగా అందించారు కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసి చైర్మన్ ఇంజమూరి శ్రావణి పురపాలిక మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, స్థానిక మాజీ కౌన్సిలర్ రణపంగ



నాగయ్య ధనుంజయ నాయుడు చిలకరాజుశ్రీను శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు శౌరి వెంకటేశ్వరరావు నరసింహారావు మాధవి జానయ్య బికోజి రామ్మూర్తి బాలు భానుమతి అఫ్రూన్, ఎన్ వి,పిడి యాదగిరి శ్రీనివాసరావు సరస్వతి వెంకటేశ్వర్లు వినోద్ నగేష్ పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా కట్టుదిట్ట చర్యలు: సబ్ కలెక్టర్





**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 15:-** మిర్యాలగూడ డివిజన్ లో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నామని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా స్థానిక సబ్ కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యాన్ని సాధిస్తున్నామన్నారు. డివిజన్ లో 6,080 ఇందిరమ్మ ఇళ్లలో 1792 ఇళ్ల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని అయన అన్నారు. ఇళ్ల నిర్మాణానికి సాండ్ బజార్ లో సరసమైన ధరలకు అందిస్తున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టు అయినా తిరుమలగిరి సాగర్ మండలంలో ప్రభుత్వ భూమి 4,174 ఎకరాల్లో సాగు చేస్తున్న 4,856 మందికి పట్టాలు ఇవ్వ నున్నామన్నారు.

కోదాడ -జడ్చర్ల జాతీయ రహదారి నిర్మాణం, వేడల్పులో భాగంగా ఇళు ్ళ కోల్పోయిన వారికి 54కోట్లు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 38 కోట్ల రూపాయలు ఇచ్చామ్మన్నారు. రెవిన్యూ, మునిసిపల్ ఉద్యోగులకు ప్రశాంష పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, డి ఎ ఓ శ్రీనివాస్ శర్మ, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నేరేడుచర్ల ఆగస్టు14 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ వడ్యా భాను నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో గ్రూప్ టాపర్స్ అందరికీ కీర్తిశేషులు లయన్ ఫాస్ట్ గవర్నర్ ఎం రామానుజాచార్యులు స్మారకార్థం వారి సతీమణి మంగ తయారు 8 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 2500 చొప్పున మొత్తం 20వేల రూపాయల నగదును లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ బాల వెంకటేశ్వర్లు కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ వెంకట్ రమణ సైదులు మొదలగు లెక్చరర్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ప్రిన్సిపాల్ భాను నాయక్ మాట్లాడుతూ కీర్తిశేషులు ముదుంబాయి రామానుజాచార్యులు పేద విద్యార్థుల పట్ల ఎంతో ప్రేమాభిరాగాలను ఆర్థిక స్తోమత విషయంలో చాలాసార్లు ఆర్థిక



సహాయాన్ని అందించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ వారు కళాశాలలో చేపట్టిన కార్యక్రమాలను విద్యార్థులకు గుర్తు చేశారు క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సాయి రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ సమాజంలో అణగారిన వర్గాలకు అత్యధికంగా సేవలు అందిస్తుందని తెలియజేశారు

### ఇళ్ల స్థల పట్టాలిస్తానని గ్యారంటీ ఇచ్చా
## గ్యారంటీగా ఇస్తున్నా... ఎమ్మెల్యే బిఎల్ఆర్

◆ **బిపిఎల్ కింద 86 మందికి పట్టాల పంపిణీచేసిన ఎంపి రఘువీర్, ఎమ్మెల్సీ శంకర్, అదనపు కలెక్టర్ అమిత్**



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 15:-** రాష్ట్రంలో తొలిసారి మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో దారిద్ర్య రేఖకు దిగువ నున్న(బిపిఎల్ కింద) 86 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తానని గ్యారంటీ మాట ఇచ్చాను గ్యారంటీగా ఇస్తున్నాను అని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టాలు రాని నిరాశకు గురి కావద్దని మరో విడత పంపిణిలో అందజేస్తామని ఆయన తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వంలోనే దేశం కోసం పని చేసే విధంగా మిర్యాలగూడ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేద్దామని ఆయన అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, కులాలు, మతాల నాయకులు కలిసి మన మిర్యాలగూడను అభివృద్ధి చేద్దామని ఆయన అన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు పోయెందుకు పాజిటివ్ గాఆలోచించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్ళు రాని వాళ్లు నేరుగా తనను కలవాలని వచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు. నల్లగొండ నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రద్ధతో ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ తక్కువ సమయంలో పెట్టాలివ్వడం అభినందనీయమ న్నారు. ప్రజా, పాత్రికేయుల సమస్యల పరిష్క రించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తొలి సారి మిర్యాలగూడలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం హర్షనీయమని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగివనున్న వారికి ఇళ్ల స్థలాల పట్టాలు, ఇందులో జర్నలిస్టులకు ఇవ్వడం ఆనందంగా ఉందని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ అమిత్ లను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ రజనీకాంత్, ఎస్ఎ మతీన్, ఆర్ఐ రామకృష్ణలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 15:-** 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూదేశానికి తలమా నికంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీర్చి దిద్దుకునే మహాయజ్ఞంలో ప్రజలంతా కలిసి రావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులు స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు





**మిర్యాలగూడ నవభూమిఆగస్టు 15:-**బిఆర్ఎస్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిర్యాలగూడ నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమరయోధుల పోరాట బలం, అమరవీరుల త్యాగ ఫలం , స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావులను ఈ సందర్బంగా స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి ఆశయసాధన కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎండి.మోహసీన్అలీ, ఎడవెల్లి శ్రీనివాస్రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, అన్నబిమోజు న్యానచారి, జొన్నలగడ్డ రంగా రెడ్డి, ఎండి.మగ్దుం పాషా , మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## శాతపురంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఆర్ డబ్ల్యూఎస్ డీఈ సంధ్య



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 15:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా,గ్రామ స్పెషల్ ఆఫీసర్,ఆర్ డబ్ల్యూఎస్ డీఈ సంధ్యా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి,శుక్రవారం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కట్ల రాజు,గ్రామ పెద్దలు లోనే శ్రీనివాస్, ఏలూరి యాకన్న,బొందుగుల కొండయ్య, మారుజోడు సంతోష్, పసులాది ఎల్లయ్య, ఇటికల సోమజి,బొట్టు శ్రీధర్,పాఠశాల ఎచ్ఎమ్,ఉపాధ్యా యులు, విద్యార్థులు, మహిళ సంఘం సీఏలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 15:**రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు..
జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 79 స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా,
పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి కుమార్ జాతీయ జెండాను ఎగురావేసి మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బొబ్బల అశోక్ రెడ్డి ఎఫ్ఏసీఎస్ చైర్మన్,కారుపోతుల వేణు ఎఫ్ఏసీఎస్వైస్ చైర్మన్,మాచర్ల ఎల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి,గుడా రాఘవులు
ఎఫ్ఏసీఎస్ డైరెక్టర్,
ఎండీ సర్వర్ మాజీ మండల కో అప్షన్ సభ్యులు,లకావత్ వెంకట్ మండల యువజన నాయకులు,
,కమ్మగాని వెంకన్న
మండలనాయకులు,గాదెపాక శ్రీను ఎస్సి సెల్ మండల ప్రచార కార్యదర్శి, ఒంటెల మహేందర్ రెడ్డి,ఇంతల కృష్ణమూర్తి, చేరేపెల్లి జెమిని,లొంకా మల్లేశం, కందుకూరి రాజేంద్ర చారి,
ఉప్పుల సాయి,
ఎండి రాజ్ మహమ్మద్,
మండల,గ్రామాల ముఖ్యనాయకులు, యువకులు,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.





# గంజాయి మత్తులో గన్స్ దందా.. 15 వేలకు గన్.. 700లకు తూటా

**హైదరాబాద్-నవభూమి** గంజాయి మత్తులో గన్స్ దందా చేయాలని అంతర్రాష్ట్ర ముఠాలు ప్లాన్లు చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధి కోసం వచ్చి వివిధ సంస్థల్లో కార్మికులుగా పనిచేసే వారిని, వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని గంజాయి చాక్లెట్లు, గంజాయి, ఓపీఎం వంటి డ్రగ్స్‌ను విక్రయించే ముఠాలను తరచూ పోలీసులు అరెస్టు చేస్తున్నారు. తాజాగా రాచకొండ పోలీసులు హైదరాబాద్‌లో గన్స్ విక్రయానికి ప్రయత్నిస్తున్న బీహార్‌కు చెందిన శివకుమార్‌ను అరెస్ట్ చేసి, గురువారం మూడు గన్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని గతంలో చర్లపల్లి పోలీసులు గంజాయి చాక్లెట్లు విక్రయిస్తుండడంతో పట్టుకున్నారు. ఇతడిపై కేసు నమోదు చేశారు. అయితే ఇలా మొదట గంజాయి, గంజాయి చాక్లెట్లతో ఇక్కడి పరిస్థితిని అంతర్రాష్ట్ర నేరగాళ్లు అంచనా వేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బీహార్‌లో ఒక్కో గన్ రూ. 15 వేలు, ఒక లైవ్ బుల్లెట్ రూ. 700తో కొనుగోలు చేసి, ఇక్కడి క్రిమినల్ గ్యాంగ్స్‌కు వారి అవసరాలు, అవకాశాలను బట్టి ధరలను నిర్ణయించి అమ్మేందుకు శివ్‌కుమార్ పక్కా ప్లాన్ చేశాడు. అయితే రాచకొండ పోలీసులు ఆ అక్రమాయుధాలు క్రిమినల్ గ్యాంగ్స్‌కు చేరకముందే నిఘా పెట్టి పట్టుకున్నారు. గంజాయి విక్రయాలు, గంజాయి సిట్టింగ్‌లలో బీహార్, యూపీ, రాజస్థాన్‌కు చెందిన వారు గన్స్ విక్రయాలు, వాటికి హైదరాబాద్‌లో మార్కెట్ ఎలా ఉందనే విషయాలను చర్చించుకుంటున్నారు. గంజాయిని పెద్ద మొత్తంలో కాకుండా తక్కువ పరిమాణంలో తెచ్చి కొందరు వాడుకోవడం, దానిని మార్కెట్లో విక్రయించే వాళ్లు చాలా మందే ఉన్నారు. పలు ఘటనలలో ఆయా రాష్ట్రాలకు చెందిన ముఠాలు గంజాయి, గంజాయి చాక్లెట్లు, ఓపియం అమ్ముతూ పోలీసులకు పట్టుబడిన ఘటనలున్నాయి.

## ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో జాతీయ పతాక ఆవిష్కరణతో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం





**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 15, నవభూమి ప్రతినిధి:** ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు బి. వీరన్న నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులతో జాతీయ గీతం ఆలపించారు. అనంతరం విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు.

ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు వెంకటేశ్వర చారి, సారంగపాణి, రేవతి, వైడూర్య, యాకయ్య, అటెండర్ నిర్మల, కేతమ్మ, అరుణ, అశ్విని, అమ్మ ఆదర్శ పాఠశాల ప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతి పాల్గొని, విద్యార్థులకు దేశభక్తి, ఐక్యత, క్రమశిక్షణ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమానికి గ్రామస్తులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు



**కాటారం,ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని మద్దులపల్లి లో గల ఏవిఎస్ కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం రోజున ఆంధ్రప్రభ ఆర్సీ ఇంచార్జి రిపోర్టర్ అరిగెల జనార్ధన్ గౌడ్ కుమార్తె వివాహ నిశ్చితార్థ మహోత్సవంలో తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కాటారం,ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యం లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొమ్మన భాస్కర్ రెడ్డి,సెన్సర్ బోర్డు మెంబెర్ దుర్గం తిరుపతి, మాజీ మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి,సీనియర్ నాయకులు గంట అంకయ్య,చీర్ల తిరుపతి రెడ్డి, జిల్లెల్ల శ్రీశైలం,మంత్రి సునీల్,బొంతల రవి,పాడి నరేష్,ఇంజమూరి సదానందం,చిలుముల శ్రీనివాస్,చీర్ల అశోక్ రెడ్డి,గాలి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాంటిసోరీ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**కాటారం,ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:**కాటారంమండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం రోజున ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాంటిసోరి విద్యా సంస్థ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు









**కాటారం,ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కుల మతాలకు అతీతంగా, చిన్న,పెద్ద వ్యత్యాసం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మండల రెవిన్యూ అధికారి కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు,ప్రతాపగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కాటారం పోలీస్ స్టేషన్ లో సీఐ నాగార్జున రావు,ఎస్ఐ శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్.మౌనిక, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో అధ్యక్షుడు తోటపల్లి ప్రశాంత్ రెడ్డి,అటవీ శాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి,కాటారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో,ఎక్సైజ్ కార్యాలయాలలో,అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో,అంగన్వాడి కేంద్రాల్లో, మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి,మిఠాయిలు పంచుకున్నారు. మండలంలో ముస్లింలు కూడా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు తొట్ల శ్రీశైలం యాదవ్,కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్,పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సమ్మయ్య,రజక సంఘం ఆధ్వర్యంలో రజకులు,నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణులు జెండా ఆవిష్కరణ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. గారెపల్లి చౌరస్తా అంబేద్కర్ కూడలి లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,బీజేపీ పార్టీ తరపున మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్ జెండా ఎగురవేసి. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు,పేద వారికి పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. తాఫీ మేస్త్రీల సంఘం, ఫెర్టిలైజర్ వర్కర్స్ యూనియన్,పలు స్వచ్ఛంధ సంస్థలు కూడా జెండా ఆవిష్కరణ చేసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





**పాలకుర్తి నవభూమి ఆగస్టు 15:**79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని,,జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని,ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశశ్వనిరెడ్డి జాతీయ పతకాన్నీ శుక్రవారం ఆవిష్కరించి,దేశభక్తి నినాదాలతో వేదికను మార్మోగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సమాజంలో సమానత్వం అభివృద్ధి సాధించడం మనందరి బాధ్యత.యువత దేశ భవిష్యత్తు, వారు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలిఅని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,ఏఎంసీ చైర్మెన్ లావుడియా మంజులా భాస్కర్ నాయక్, కొడకండ్ల మార్కెట్ మాజీ ఛైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జాతీయ పతాకానికి వందనం చేశారు.

## జనతా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 15** జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామంలో జనతా యూత్ ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఎస్ఎచ్ ప్రధానోపాధ్యాయులు, పుస్కూరి రమేష్ రావు, ప్రైమరీ స్కూల్ ఎచ్ఎం జె శ్రీహరి,మహర్షి విద్యా మందిర్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ పి.వెంకటాచారి, జీ.నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్,మాజీ సర్పంచులు పుస్కూరి పార్వతి రాజేశ్వర్, కారుపోతుల వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ పుస్కూరి కళింగ రావు, గ్రామ పెద్దలు ఎండీ. నాసార్, జంపాల అంజయ్య, అరకల శ్రీనివాస్, ఆకారపు సోమయ్య, ముంజల రవి,గునిగంటి సోమేశ్వర్ రావు,మూల మహేష్, కారుపోతుల చంద్రయ్య, బాలబోయిన నరేష్,జోగు వెంకన్న,గుగులోతు రవి, యూత్ ఉపాధ్యక్షులు బెల్లకొండ సాయి, యూత్ ప్రధాన కార్యదర్శి మొగులగాని నరేష్, యుత్ కోశాధికారి బండారి ప్రశాంత్,సహాయ కార్యదర్శి జిట్టబోయిన మహేష్, సలహా సంఘం జంపాల శ్రావణ్ రాజ్, పోలాస ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## భారత దేశ చరిత్రను గుర్తుకు చేసుకోవడం మన అదృష్టం

**జనగామ నవభూమి ప్రతినిధి:**భారత దేశ చరిత్రను ప్రతి సంవత్సరంఒకపండుగలాగా గుర్తుకుచేసుకోవడంమనఅదృష్టం అనిజనగమవ్యవసాయమర్కెట్కకమిటి చైర్మన్,బసుక.శివరాజ్ యాదవ్ కొనియాడారు. జిల్లా కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొని జాతీయ జెండానుఆవిష్కరించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,అధికారులు ,రైతులు,పాలకవర్గ సభ్యులు, వ్యాపారులకు,కార్మికులు, సిబ్బందికి పేరుపేరునా 7 9వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నా మన్నారు. మన దేశప్రజలు సుఖసంతోషాలతో ఉంటున్నా మ%శీ%టే ఎంతో మంది మహానుభావుల త్యాగ ఫలితమే నేడు మనదేశం ఈస్థాయిలో ఇలా ఉన్నామని తెలిపారు. భవిష్యత్ తరాలకు కూడా మన దేశ కీర్తిని చరిత్ర గురించి తెలియ పరచిన అవసరం మనఅందరిపై ఉందని అన్నారు. ఈకార్యక్రమంలోఏఎంసీ ప్రత్యేకశ్రేణికార్యదర్శిజీవన్కుమార్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ) ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్ భానోత్ బన్సి నాయక్, బోట్ల నర్సింగరావు, బుట్రెడ్డి శ్రీలత రెడ్డి, రైస్ మిల్లు అసోసియేషన్ నాయకులు జయహరి,ముత్తయ్య అశోక్,ఆర్తి అసోసియేషన్ అధ్యక్షులు మాశెట్టి వెంకన్న, సూపర్వైజర్ శ్రీనివాస్,హమాలీ సంఘం అధ్యక్షులు రాజు,వీరన్న, దాడువాయి నాయకులు మధు, రాజు,శ్రీనివాస్,రైతులు,వ్యాపారులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొని విజయ వంతం చేయడం జరిగిందన్నారు.



# గౌతమ్ మోడల్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మహాముత్తారం ఆగస్టు15 నవభూమి:** మహా ముత్తారం మండలంలోని గౌతమ్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వల్లపురెడ్డి రామచంద్రారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ విశిష్టతను గూర్చి తెలియజేస్తూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి అయిందని అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ ఇంకా ఎంతో మంది మహానుభావుల త్యాగ ఫలితంగా ఈరోజు మనం జెండా పండుగ జరుపుకుంటున్నా మన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు అంతా కలిసి గ్రామంలో దేశభక్తిని పెంపొందించే నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ధరించిన దేశ సైనికుల వేషధరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెం ట్ వల్లపురెడ్డి సౌజన్య, ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయునిగా హరిగొప్పుల రాజేందర్



**కాటారం,ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాల విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలు అందించి నందుకు గాను ప్రభుత్వం నుంచి గౌరవించే అరుదైన గౌరవ పురస్కారం కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ఉద్యోగి అయిన ఎచ్.రాజేందర్ ను వరించింది. శుక్రవారం రోజు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏటూరునాగారం పిఓ చిత్రా మిశ్రా చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అవార్డు పొంది నందుకు ప్రధానోపాధ్యాయుడు రాజేందర్ హర్షం వ్యక్తం చేసారు. అలాగే గురుకుల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక ఉపాధ్యాయ,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**పాలకుర్తి నవభూమి ఆగస్టు 15:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు లయన్ చారగొండ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో,,79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తన నివాస ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ...స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు మనకందించిన ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. త్యాగం చేసిన వీరులను స్మరించుకోవడం మాత్రమే కాదు,వారి కలల భారతాన్ని నిర్మించడం మన కర్తవ్యము, మన దేశభక్తి మాటల్లో కాకుండా మన కృషిలో ప్రతిబింబించాలి అని అన్నారు. అలాగే, 2025-2026 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఇచ్చినందుకు క్లబ్ సభ్యులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ చారగొండ్ల ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి చిన్న ప్రయత్నం దేశాభివృద్ధికి తోడ్పడుతుందని, సేవా భావమే నిజమైన దేశసేవ అని అని అన్నారు. జెండా ఎగురుతుంది, గాలి వీస్తుంది%ొ% కానీ దాని వెనుక దాగి ఉన్నది వేలాది వీరుల రక్తం, చెమట, త్యాగం. ఆ త్యాగం వ్యర్థం కాకుండా మనం జీవించాలి అని ఆయన ప్రేరణాత్మకంగా అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, నాయకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి గీతాల మధ్య విజయవంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమం అనంతరం పూర్వ అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**కాటారం,ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:**స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున కాటారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ధర్మజ్ ఫౌండేషన్ సహకారంతో కంపెనీ ప్రతినిధి మొగిలి అధ్యక్షతన కాటారం మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర అగ్రిమాల్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల పేర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్,చీమల రాజయ్య, కొట్టె సతీష్,ప్రధానోపాధ్యాయులు బి.రవీందర్, ఉపాద్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కాటారం,ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:**కాటారం సబ్ డివిజన్ లోని ఫెర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో శుక్రవారం రోజున అధ్యక్షుడు..తోట సమ్మయ్య ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు తోట సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు,జవాన్ బాగుంటేనే దేశం బాగుంటుంది అని తెలియ జేస్తూ,దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది అమరులు అయినారు అని వారందరి త్యాగ పలమే మన దేశానికి స్వాతంత్ర్యం రావడం జరిగింది అని వారిని స్మరణ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బొమ్మ సమ్మిరెడ్డి,మండల అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్ ఫెర్టిలైజర్స్ షాప్ ల యజమానులు,రైతులు,పలు కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

